రంగారావుకి ఆ రోజు క్లబ్బుకి వెళ్లబుద్ధి కాలేదు. ఎంతోమంది స్నేహితులు, పరిచయస్థులు తన చుట్టూ మూగుతారు. రచ్చర్ ఆయ్యారు కదా ఎక్కడికి వెళతారని అడుగుతారు. కొంతమంది తనని మెచ్చుకుంటారు. కొంతమంది సానుభూతిగా చూస్తారు. మరి కొంతమంది మోవంగా చూస్తారు. తన్ను బిలియర్డ్స్ ఆడమంటారు. ఆ బంతులను కర్రలతో కొట్టడం అంటే తనకి చికాకు.

చిన్న గుట్టమీద ఉన్న రంగారావు ఇల్లు చాలా మంది ఈర్ష్యకు కారణం. రంగారావు తమకు తెలీని అందచందాల్ని, చుక్కల స్నేహాన్ని నులభంగా పొందుతున్నాడని ఆపోహ ఏమో! రంగారావు కిటికీలోంచి చూశాడు.

సాయంత్రం ఆడివిలో చిక్కుపడిపోయింది. వీరెండలు క్రమంగా తగ్గి, చీకట్లు ముసురుకుంటున్నాయి. ఊపిరాడని సాయంత్రం వల్లగా మారిపోతుందా అన్నట్లు. ఆడివి కింద నదిలో తెల్లటి పొగమంచు పుట్టి, ఆడివినంతా కబళించే సైన్యంలా ముసురుకుంటోంది. గుట్టమీద నుంచి కిందికి దారి, దారి జడపాయలా పోతూంది.

ప్రాజెక్ట్ కూలీలు పనులు ముగించుకుని ఇళ్లకు వెళుతున్నారు. నదిని అడ్డంగా ఆపి దాని స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నందుకు చింతిస్తున్నట్లున్నాయి వాళ్ల మొహాలు. వాళ్లు ఇటువంటి పనులు చేయకపోతే గడవదు. అందుకే వాళ్లు తాగుతారు. కోపంతో నదిలో పీళ్లు ప్రళయ రుద్రవేగంతో దూకుతున్నాయి ఒక పక్కనుంచి.

రంగారావు ఆ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్. రంగారావు ఇంజనీర్‌గా ఎన్నో చోట్ల పనిచేశాడు. మొదటి నుంచి దేనిలోను లేడు. పని పూర్తి అయ్యే వరకు కూడా దేనిలోను పనిచేయలేదు. కాని, ఈ ప్రాజెక్టుకు చీఫ్‌గా వచ్చి చాలా పీళ్లయింది. దాదాపు ఇక్కడి పని పూర్తి అయింది. ప్రాజెక్ట్‌తోపాటు రంగారావు వర్షిన్ కూడా పూర్తి అయింది. ఇక ఈ ప్రాజెక్టు, దానికింది నది, చుట్టూ అడివి, కొండ మీద బంగళా, జీపులు, తమాషా రోడ్లు — ఇవన్నీ విడిచిపెట్టి వెళ్ళాలి.

తను ఇక్కడికి వచ్చిన తరవాత ఏమేం చేసింది గుర్తుకు తెచ్చుకున్నాడు. డ్యూటీలో తను ఎవరికీ పోని చేయలేదు. స్నేహానికి, బంధుత్వానికి తా విచ్చకుండా, మనస్సాక్షిగా తను నమ్మిందాన్నే అనుసరించాడు. తనను కర్కోటకుడు అన్నారు. దండశాసనుడు అన్నారు. ఇక రేపు తనకు వీడ్కోలు ఇచ్చేటప్పుడు—తను ఉద్యోగంలో మహత్తర సేవ చేశానని, తను ఇక్కడ నుండి వెళ్లిపోవడం పెద్ద లోటని అంతా అంటారు. తనని ఆకాశానికి ఎత్తేస్తారు. కొందరు నిర్మొగమాటస్తులు తనను కర్కోటకుడు అనకుండా, అదే అర్థం వచ్చే మాటలతో

ఏదో బలహీనత వల్ల కాలు జారిన స్త్రీని క్షమించే ఓర్పు ఈ భారతదేశంలో ఉండడం అవసరం. మగడే తన తప్పుని క్షమించగలిగితే, ఆ ఇల్లాలు ప్రపంచాన్ని, చివరికి దేవుడ్ని కూడా విస్మరించి, తన భర్తనే సర్వస్వంగా భావిస్తుంది. తప్పు చేసిన వారికే మంచి విలువ తెలుస్తుందేమో!

తమ కసి తీర్చుకుంటారు. కొందరు, ఎలాగూ వెళ్లిపోతున్నాడు, ఇక నిమ్మార మెందుకని ఏమీ అనకుండా ఊరుకుంటారు. అయితే, అనతికాలంలో అందరు తనని మరిచిపోతారు. కాని, ఒక్క విషయం మాత్రం రంగారావుకు బాధిస్తూంది... అదే రావు విషయం. తను రావు విషయంలో కొంచెం మితి తప్పి కఠినంగా వ్యవహరించేడేమోనని... రావు అండ్ రాము కంట్రాక్టర్స్. మేజర్ వర్క్స్ అంతా వాళ్లే చూపేరు. రావు అండ్ రాము కంపెనీలో తెలుగు వాళ్లతోపాటు ఆరవ వాళ్లు కూడా పనిచేసేవారు. రావుకి ఒకసారి ఒక తమిళుడితో ఘర్షణ వచ్చింది. ఆవేశంలో తనముందు నుంచి వెళ్లిపొమ్మని మెడ పట్టుకుని తోశాడు. వాడు పెద్దగా అరిచాడు. గొడవ జరిగింది. ఆరవ కూలీలంతా పని మానేసి స్లోగన్స్ మొదలు పెట్టారు. ఇది తెలియగానే మిగిలిన చోట్ల కూడా ఆరవ కూలీలంతా పని మానేశారు. కూలీ నాయకుడు తన వద్దకు రాయబారం వచ్చాడు.

కంట్రాక్టర్స్‌కి తను కింద కూలీలంటే విరసన భావమని తనకి ఒక అభిప్రాయం. అందుకే రావుకి మూట ఏభై రూపాయలు సైన్ చేశాడు. రావు, తాను తప్పు చెయ్యలేదని వాదించాడు. కార్మిక నాయకుడు దెబ్బతిన్న వాడికి అయిదు వందలు పరిహారం ఇవ్వాలని, వాడికి తమ కూలి వాళ్లందరి ముందు క్షమాపణ చెప్పాలని పట్టు పట్టాడు. కూలివాడు పని చెయ్యనందుకు వాడిని రావు మందలించాడని దానిలో కొంచెం మితిమీరాడు కాబట్టి, కూలివాడికి దెబ్బలు తగల్లేదు కాబట్టి, ఇంతకంటె తను చెయ్యగలిగిన దేమీ లేదని, వినకపోతే ఇండస్ట్రియల్ డిస్ప్యూట్‌కి వెళ్లమని చెప్పి కార్మిక నాయకుణ్ణి శాంతింప జేశాడు. అదీకాక తను తెలుగువాళ్లంటే పక్షపాతం చూపిస్తానో లేదోనని కాచుకున్న కొంతమందికి తెలియాలని అలా చేశాడు.

ఆ రోజు, రావుపై తనకు ఎటువంటి దురభిప్రాయం లేదని తెలపడానికి రావుని తనతో భోజనానికి ఉండమన్నాడు. కాని, రావు ఉండలేదు.

రావుతో తనకి పూర్వ పరిచయం ఉంది. ప్రాజెక్టు క్లబ్బులో తామిద్దరూ స్నూకర్లూ బిలియర్డ్స్, బ్రిడ్జ్, చెస్ మొదలయినవి ఆడారు. రావు అవలు పేరు రామారావు. మన్నగా, పొడుగ్గా, చలాకీగా ఉంటాడు. అవలు పార్ట్‌నర్ రాము అవలు పేరు మూర్తివారాయణ రాము — విచిత్రమైన పేరు. అతని అవలు పేరు చాలామందికి తెలియదు. వల్లగా ఉంటాడు. సామాన్యమైన పొడుగు. బాడ్‌మింటన్ ఆడ్డుతంగా ఆడతాడు. బాగా మాట్లాడతాడు. అతనిలో ఇంతకుమించి గొప్ప గుణాలేవీ లేవు. బిజినెస్ అంతా రావే చూస్తూ ఉంటాడు. రాము బిజినెస్‌లో ఆంతగా కలిగించుకున్నట్టు కనపడదు. అయినా, రావు రాముకు సమానంగా లాభంలో భాగం ఇస్తూనే ఉంటాడు. వారిద్దరూ స్నేహితులు. ఒకే ఇంటిలో—రెండు వాటాలలో—భార్యలతో ఉంటున్నారు. రావు అందరికీ బాగా తెలుసు.

నాగిరెడ్డి & శర్మ

రాము క్లబ్బులో మాత్రం బాగా తెలుసు. రావు భార్య జయలక్ష్మి. రావుకి తగిన జోడు. నిండైన ముఖంతో, పెద్ద కుంకుమ బొట్టుతో, నిండు కుండలా తొణకని చిరునవ్వుతో మహా ఇల్లాలిలా ఉంటుంది. రావు ఇంటికి రంగారావు ఎన్నోసార్లు వెళ్లాడు.

ఇల్లూ, వాకిలి లేక, వొకర్లు ఆదరణతో బతుకుతున్న తనకు నిజమైన ఆదరణా, ఆప్యాయతా, తెనుగుతనం అక్కడే చూశాడు. తాను ప్రపంచంలో ఏకాకినినే భావం కలిగినప్పుడల్లా, రంగారావు రావు ఇంటికి వెళ్లేవాడు. రాము భార్య రూప. రూప జయలక్ష్మి కన్న చదువుకున్నది. అందమైనదీను. ఎక్కువగా మాట్లాడుతుంది. తనని అందరూ మెచ్చుకోవాలని కోరికతో ఉన్నట్టుగా ఉంటాయి ఆమె పనులన్నీ. రావుకు సైన్ వేసిన తరవాత తను ఆ ఇంటికి మళ్లా వెళ్లలేదు. రావు తనని 'గెటవుట్' అనవచ్చు. ప్రాజెక్టులో తాను అధికారి గాని, ఇతరులలో ఇళ్లలో కాదుగా.

ఈదురుగాలి వీస్తూంది. కిటికీ తలుపులు వేసుకుని కైటు వేశాడు. గుమ్మంలో నౌకరు, రంగారావు కిటికీలు వేసుకుంటూంటే పరుగెత్తుకు వచ్చాడు. 'ఇక ఎన్నాళ్లలే నీ సేవ' అనుకున్నాడు రంగారావు. పాపం రాము చచ్చిపోయాడుట. నాలుగు రోజుల క్రితం. రావు అండ్ రాము కంపెనీకి పెద్దగా నష్టం ఏమీ ఉండదు కాని, రావు తన మిత్రుడికోసం తీవ్రంగా విలపించి ఉండవచ్చు.

నౌకరు ఏదో చీటీ తీసుకువచ్చాడు. రంగారావు చేతికి తీసుకుని చూశాడు. విజిటింగ్ కార్డు. "రావు అండ్ రాము కంట్రాక్టర్స్". కింద "రావు" సంతకం ఉంది. రావు ఇప్పుడు వచ్చాడా? ఎందుకు? తను క్రూరంగా ప్రవర్తించి వందుకు తిట్టడానికా? ఇక తను అధికారంలో లేడుగా! ఏమో!

"రమ్మను." నౌకరుతో అన్నాడు.

రావు లోపలికి వచ్చాడు. రంగారావు కుర్చీ చూపించాడు. రావు కూర్చున్నాడు.

"రేపు మీకు ఫేర్‌వెల్ పార్టీ ఇవ్వబోతున్నారు, కాంట్రాక్టర్సంతా కలిసి..." రావు అన్నాడు.

రంగారావుకి ఆహ్వానం నాలుగు రోజుల క్రితమే అందింది.

"దానికి నేను, నా భార్య జయలక్ష్మి రావడానికి వీలుండదు. అది చెప్పడానికే వచ్చాను. ఖచ్చితంగా మీకు తెలుసు మనుకుంటాను, రాము పోయిన సంగతి. రాము నా ప్రియ మిత్రుడు. ఇంకా వంద్లై కూడా నిండలేదు. వాళ్ల ఊరు వెళ్లాడు. ఏమయిందో తెలియదు. దారిలో ..." రావు గద్గదికంగా అన్నాడు.

"చాలా విచారించాను, రాము పోయిన సంగతి విని. రాము నాకు కూడా ఫ్రెండే! ఆఫ్‌కోర్స్, మీ కిద్దరికీ ఉన్నంత ఫ్రెండ్‌షిప్ కాదనుకోండి. మీ రీ దుఃఖంలో పార్టీలకు ఆలోచించడం మంచిగాఉండదు. అతని భార్య పుచ్చెడు దుఃఖంలో ఉండగా ప్రాణస్నేహితులైన మీరు ఆనందంగా గడపడం అతని ఆత్మకు ద్రోహం చేసినట్టే ..." రంగారావు అన్నాడు.

"మీరు నా ఎడల కఠినంగా ప్రవర్తించారని చెప్పడానికి విచారిస్తున్నాను. మీరు ఆ రోజు మీతోపాటు నన్ను భోజనానికి రమ్మంటే ఆ కోపంలో రాలేదు. కాని, తరవాత నా తప్పు తెలుసుకున్నాను. మీరు మీ ఆత్మ ననుసరించి స్నేహితుడని, తెలుగువాడని పక్షపాతం చూపకుండా న్యాయం చెప్పారు... రేపు మీ పార్టీకి నా భార్యా, నేను రాకపోతే మీ మీద కోపంతో రాలేదేమనుకుం

రహస్యమయిన అగాధాలు

చూశాడు.

"నా. నా. అలా ఎప్పుడూ అనుకోను." రంగారావు అన్నాడు.

కాఫీలు వచ్చాయి. ఇద్దరు తాగారు. రావు ఎందుకో బెరుకుగా ఉన్నట్టుగా రంగారావుకి అనిపించింది. అతని కళ్లలో ఏదో భయం తొంగుచూస్తూంది. కుర్చీలో ఇబ్బందిగా కదులుతున్నాడు. విట్టూరుస్తున్నాడు. తలవంచుకుని అలాగే ఉండిపోయాడు. తల ఎత్తి రంగారావును చూశాడు.

రావు ఇంకా వెళ్లిపోక ఇక్కడే ఉన్నాడే. ఎందుకు భయపడుతున్నాడు? మరణ భయమేనా? రాము చావు రావుని ఇంత కుంగదీస్తూందా? రంగారావు రావు కళ్లల్లోకి చూశాడు. ఆ చూపు కళ్ల గుండా హృదయంలోకి దూసుకుపోయి రహస్యాలు వెతుకుతున్నట్టుగా ఉంది.

"మీతో ఒక విషయం మాట్లాడాలి." రావు అన్నాడు.

మీరేమోమి, అటువంటి ఉద్దేశ్యం నాకు లేదని తెలుపడానికే వచ్చాను." రావు మెల్లగా చెప్పాడు.

"ఏమిటది?"

"పర్సనల్ ... మీ సలహా కావాలి ... మీ కైము ఏం వృథా చెయ్యడం లేదు కదా?"

"నా. నా... నా కిప్పుడేమీ పని లేదు..." రంగారావు అన్నాడు. రావు చెప్పలేదు. ఎందుకో సందేహిస్తూన్నాడు.

"మీరేమీ సందేహించ నక్కర లేదు. మీరు నాకు చెప్పిన విషయాలు ఈ గోడదాటి బయటికి పోవు."

"ఆ ధైర్యంతోనే వచ్చాను. మీరు రేపటి తరవాత నాకు కనపడరు. మీ రెక్కడో! నే నెక్కడో! లోకం అనే మహాసముద్రంలో మన కలయిక ఆవంభవం. అందుకే నా బాధ మీ ముందు వెళ్ళబుచ్చుకుందామని వచ్చాము... డబు చేసి ఆ పెద్ద కైటు తీసెయ్యగూడదా?"

రంగారావు పెద్ద కైటు స్విచ్ ఆఫ్ చేశాడు. చిన్న నీలం కైటు మాత్రం వెలుగుతూంది. రావు ఆ చీకటిలో ఎటు చూస్తున్నాడో, ఏమో— అతని గొంతుమాత్రం వినబడుతూంది.

"ఆ రోజు నేను క్లబ్బులో చెస్ ఆడుతున్నాను. ఆట మంచి జోరుగా ఉంది. ఒక్క స్టెప్ రాంగ్‌గా వేస్తే పగం బలం చావడం ఖాయం. నేను చెస్ బాగా ఆడతానని పేరు సంపాదించాను. ఆ రోజు ఎందుకో పొరబాటు జరిగింది. ప్రత్యర్థి చాలా తెలివిగా ఆడుతున్నాడు, నా వరాకును ఆసరాగా తీసుకుని.

'టెలిగ్రామ్, సార్ ...' నా దగ్గిరకు వచ్చి పోస్ట్‌మన్ అన్నాడు.

సిమెంటు పంపించమనో, డబ్బు పంపమనో ఉంటుందనుకున్నాను. మెకానికల్‌గా సంతకం చేసి టెలిగ్రామ్ తీసుకున్నాను. చదవలేదు. జేబులో కుక్కేశాను. చెస్ మీదే నా మనస్సంతా. నేను తగ్గుముఖం చూపుతున్ననేనేగా, మిగిలిన వాళ్లంతా వాళ్ల ఆటలు మానేసి మా చుట్టూ మూగారు. కొంతమంది నేను నెగ్గుతానని, కొంతమంది నా ప్రత్యర్థి నెగ్గుతాడని పందాలుకూడా వేసుకున్నారు. చిన్నా, పెద్దా... అంతా కంట్రాక్టర్లే. వాళ్ల పందాలు చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోతారు. వాళ్ల పందాల విలవ ఒక్కొక్కటి పదిమంది గల సామాన్యుడి నెలసరి ఖర్చుకు సమానం. అది ఆఖరు పందెం. ఆ పైనే పెరిగాయి పందాలు.

'ముందు ఆ టెలిగ్రామ్ వీపిట్ చూడండి... ఆట దేముంది ...' గ్రూప్‌లోవా కైవరో అన్నారు.

నిజానికి నాకు మనసు మనసులో లేదు, ఆ టెలిగ్రామ్ చూపేటంత వరకూ. ఎంత రాంగ్ మేటర్ అయినా టెలిగ్రామ్ ప్రిమారిటే టెలిగ్రామ్‌దే.

"రాముడైడ్ ... కైటర్ ఫోలోస్..."

రెండే వాక్యాలు. ఒక క్షణం నా కేమీ అర్థం కాలేదు. నమ్మకం కుదరలేదు. టెలిగ్రామ్ ఇచ్చి మూడు రోజులయింది. ఇచ్చిన ఊరు పేరు చూశాను. ఏదో గ్రామం. విన్నపేరులా లేదు.

మూడు రోజులనుంచీ ఏం చేస్తోందీ టెలిగ్రామ్. ప్రాజెక్టు ఏరియాకు పోస్టల్ సౌకర్యాలు తక్కువ. అయినా, ఇంత ఆలస్యమా? ఆఫీసునుండి వస్తూ ఉంటే పోస్ట్‌మన్ ఒక లెటర్ ఇచ్చాడు. అదీ రాము లెటరా! మూడు రోజుల క్రితం వ్రాసిన లెటర్ కంటె తరవాత వచ్చిందీ టెలిగ్రామ్. నా పరిస్థితి చూసి క్లబ్ మేట్స్ అడిగారు ఏమయిందని. టెలిగ్రామ్ ఇచ్చాను అందులో ఒకరికి.

'ఇంక్రెడిబిల్ ... చింతపిక్కలా ఉన్న మన రాము చచ్చిపోయాడా?' అన్నాడు మొదట చదివిన అతను. ఆ టెలిగ్రామ్ స్వయంగా చూస్తేనే గాని, ఎవరూ రాము చనిపోయినట్టు ఒప్పుకోలేదు.

రాము మరణవార్త విన్న వెంటనే కన్న, తరవాత క్రమంగా బాధ ఎక్కువవుతూంది. రాము నా ప్రాణ స్నేహితుడు. చిన్నప్పుడు ఇంటిలోనుంచి కొంత డబ్బు పట్టుకుని ఆంధ్రదేశానికి దూరంగా పారిపోయాం. ఎందుకో మా ఊరు వాతావరణం నాకు నచ్చలేదు. రాముకు నచ్చలేదు. పారిపోయాం, కొత్తదనంకోసం. రకరకాల పనులు చేశాం. కంట్రాక్టర్లుగా స్థిరపడ్డాం. పెళ్లిళ్లు చేసుకున్నాం. మేము కలిసి చేసిన పనుల్లా కలిసివచ్చింది. కాలం కలిసినన్నాళ్లూ కనికరించిందని అనుకున్నాను. కాని, కసి తీసరచ్చుకుంటుందనుకోలేదు. నా పేగులు విపరీతంగా

"అది అన్నా, నా? అది అదా దానికే పిలిచే అది అట్టేనంటే!"

కదిలి గొంతుకలో వాదనుండివున్నట్టు అనిపించింది. ఏడుపు రాలేదు. ఏదో బాధ. కడుపులో కాదు. గుండెలో కాదు. గొంతులో కాదు... అన్నిటికీమో కాదు. ఎక్కడో తెలియదు. రాము చావు వార్త ముందు మోసుకువచ్చిన ఉత్తరం చదివాను.

రాము రైలు ప్రయాణం చేస్తుండగానే పోయాడుట. ఇక్కడ నుండి రాము, భార్యతోసహా బయలుదేరాడు. మూడు రైళ్లు మారాలి. నాలుగు రోజులు ప్రయాణం. ప్రయాణం సగంలో రాముకు విచిత్రంగా ఎక్కిళ్లు పట్టుకున్నాయిట. తగ్గుతుందనుకుని సీళ్లు తాగాడట. తగ్గ లేదుట. రాత్రంతా ఎక్కిళ్లు వస్తూనే ఉన్నాయట. రైల్వే డాక్టర్ అపెండిసు ఏదో ఇంజక్షను ఇచ్చారుట కాని, అ తగ్గ లేదుట. రైల్వే హాస్పిటల్‌లో మూడో రోజు ఎక్కిళ్లు తగ్గాయట. కొన్ని నిమిషాలలో ప్రాణం పోయిందిట—అతని భార్య వ్రాయించింది. తను ఇక్కడికి రాదలచుకోలేదని, తన కున్న లావాదేవీలన్ని తీర్చి, ఇంకా ఏమైనా డబ్బు మిగిలితే పంపమని వ్రాసింది. రూపా ఇప్పుడు గర్భవతి. అటువంటి సమయంలో ఆమె కా కష్టం రావడం దురదృష్టం.

'రావ్‌జీ! ఈ రోజు ఆట మానేద్దాం. రాము చనిపోయాడనగానే నాకు కూడా ఆటమీద ఇంట్రస్ట్ పోయింది...' నా ఎదిరి ఆటగాడు అన్నాడు.

'నా. నా... మేమంతా మీ ఇద్దరి మీద బెట్స్ పెట్టాము. మధ్యలో వదిలేస్తే ఎలా ...' అన్నారు ఆ గుంపులో కొందరు.

మిగిలిన ఆట ఆడక తప్పలేదు. నా మనసు మనసులో లేదు. ఒక పక్క రాము చావు. ఇంకో పక్క ఆట. రాము చావు జయకు తొందరగా చెప్పాలి. అది నా విధి. రాము ఆత్మశాంతికి ఎం ప్రార్థించే ఒక ప్రాణిని ఆ ప్రయత్నంలో నేను అలక్ష్యం చెయ్యకూడదు. నేను గెలవాలి. గెలిస్తే నా మీద స్టేక్స్ పెట్టిన వాళ్లు గెలుస్తారు. ముఖ్యంగా నా గెలుపు జయ కెంతో ఆనందం. నేను గెలిచానని చెప్పగానే జయ నక్షత్రాల్లాంటి కళ్లలో కాంతి తళుక్కుమంటుంది.

మనస్సు బిగవట్టుకుని ఆడాను. మంత్రి పోయింది. ఒక శకటు పోయింది. రెండు గుర్రాలు పోయాయి. నా ఆట మీద కొండంత ఆశతో ఉన్నవాళ్ల ఆశలు నిరాశలు చెయ్యడం నా కిష్టం లేదు. ఆడాను. ఓర్పుగా ఆడాను. అతి కష్టంమీద గెలిచాను. కంగ్రాచులేషన్స్ చెపుతున్నారు గెలిచినవాళ్లు. 'మీ స్నేహితుడి చావు వార్త వినికూడా ఎంత స్థైర్యంగా ఆడారు' అన్నారు. వాకు ఏవీ మనస్సు కెక్కలేదు. గబగబా మోటార్‌సైకిల్‌మీద ఇంటికి వచ్చి వడ్డాము.

రాము చావు వార్త జయ కొక్కసారి చెప్పకూడదు. అయినా, జయ నా కన్న స్థైర్యవంతురాలు. నిలదొక్కుకునే మనసుంది. రూపలా చదువుకోక పోయినా, నీరు కారిపోయే మనిషికాదు. అందుకేమక జయ అంటే నాకు ప్రేమ. ప్రేమకన్నా ఎక్కువ గౌరవము, భయమూను.

కాఫీతో ఎదురు వచ్చింది జయ. 'చెస్‌లో గెలిచారా?' అంది చిరునవ్వుతో. జయను ఒక్కక్షణం చూశాను. నవ్వుతోంది. కంటిలో నక్షత్రాల తళుకు. జయ కట్టుకున్న గులాబి రంగు చీర నీరెండలో మెరుస్తోంది. నుదుట కుంకుమ ఎర్రగా అస్తమిస్తూన్న సూర్యుడిలా ఉంది. సిగ చుట్టి, తెల్లటి పువ్వులేవో (ఇక్కడ మల్లెలు దొరకవు గుండ్రంగా చుట్టింది. ఈ ప్రాజెక్టు ఏరియాలో, ఈ అడవిలో వనదేవతలా ఉంది జయ. నే నంటే, నా ఆటలంటే పెద్ద ఇంటరెస్ట్ లేదు కాని, నా తృప్తి కోసం జయ నేను చెప్పేవన్నీ వింటుంది. చంటి పిల్లాడి మాటలు తల్లి విన్నట్టు.

'మీరు గెలవకపోతే ఎవరు గెలుస్తారు! చెస్ ఛాంపియన్స్ కదా!' జయ అంటూంది. ఈ సమయంలో ఈ విషాద వార్త ఎలా తెలపడం?

'జయా! నీ కొక విషాద వార్త ...' నేను బరువుగా అన్నాను. ఒక క్షణం జయ ముఖంలో నవ్వు మాయమయింది. మరుక్షణంలో తేరుకుంది.

'ఏం? ఓడిపోయారా? ఇంతదానికే ఇలా బాధపడితే ఎలా!' జయ ముఖంలో

మార్పు ఏదో తీసుకొచ్చినట్టు అనిపించింది? అంత ఖర్చుపెట్టినందుకే కాదా?

'అదిగో, అటూ... పైకి, అదే కైలాస్ వెళ్లాలంటే ... రోజూ ఒక స్కూటర్‌తో వెళ్తున్నాడు' మేమన్నాము. అతడు ఒక వైపుకు వెళ్లలేదు, ఎవరంతో కాసేపు ఆగ్రహంతో అర్థమైనట్టి కొంత కొన్నాడు ఉండేదాడు చూసేట్టు మన్నా తూలింది.

'అమ్మం... అద్దం ... వట్టిది... రాదు అరవలేదో' అయ అరిచింది.

వా కేసి తన్న వలిగిపోయిన పెళ్ళిచూపు, తిరిగి ఇచ్చాను. పిచ్చి దానా ఆ రెండూ తీసుకుని వదిలింది. అయ మొహంలో ఒక క్షణంలో ఏక రకాల భావాలు మళ్ళు తిరిగాయి. కుప్పలా మొత్తాన్ని మొద క్రూర్చుండిపోయింది. అమె తిన్నిన్న వట్టు వీర జారి ముందుకు పడిపోయింది. అయ ఏడిచింది. చిన్నగా వణుకుతూంది. తంలో పూలు తీసి విసిరేసింది. ఉక్కు రోపేసుకుంది.

'మార్యం ... మార్యం ... వచ్చి పోయావా? ... ఇప్పుడెలా ...'

అయ మాటికి మాటికి మార్యం, మార్యం అంటూంది. ఏడుస్తూంది. వాకు ఏమీ పాలుపోలేదు. రాము మరణం ఇంత ఛిగా అయను కుంగదీస్తుందుకో లేదు. ప్లస్కులో కాఫీ పొ ఇస్తే మంచి దుకున్నాను. అయ దాకోసం తెచ్చిన కాఫీ చల్లారిపోయింది. అది పారబోసి, ఆదే కప్పులో అయకు కాఫీ ఛ్చాను.

'అయా! వివారించకు ... వాకు ధైర్యం చెప్పవలసింది పోయి నువ్వే ఏడుస్తావా? ... ఎప్పుడో ఒకప్పుడు అంతా పోవలసిన వాళ్లమే. రాము వాకాత్తుగా పోవడం మరీ వివారించదగినదే... ముందు ఈ కాఫీ తీసుకో ...'

అయ మన్నా విదిలించేసింది.

'పో ... ఆవతలకి ... వన్ను ముట్టుకోకు.' అయ అరిచింది. నేను అదిరి పడ్డాను. ఎవరు? అయేనా! ఇలా మాట్లాడేది. దుఃఖంలో ఏం మాట్లాడుతున్నదో కూడా తెలియకుండా లేదు, పిపం. పీచ్చిపిల్ల.

'సరే ... అలాగే పెళతా కాని ... ముందీ కాఫీ తీసుకో...' అయ దగ్గిరగా కాఫీ కప్పుతో వెళ్లాను.

'పీక్కుదూ చెప్పేది? వన్ను ముట్టుకోకు... వన్ను ఒంటరిగా వదలి పో...' అయ మళ్లీ అరిచింది.

వాకు కొంచెం కోపం వచ్చింది, అయ అనవ్య ప్రవర్తనవినాద. తమాయించుకున్నాను.

'అయా ... ఏమిటీ అన్నారి?'

'పో మాట్లాడకు. నీ ముఖం చూపించకు. వాకు కనపడని చోటుకు దూరంగా పో ...' అయ వన్ను వెనుకనుంచి విదిలించినట్టు విదిలించి మాట్లాడింది. సరే ... నేను ఆ గుమ్మం దాటి బయటకు వచ్చాను.

అయ ఏడుస్తూనే ఉంది. చేతులు సోఫా కానించి వేలమీద పడుకుని ఏడుస్తూంది. కళ్లు ఎర్రగా విప్పుకణాల్లా మారాయి. శరీరం వణుకుతూంది.

'మార్యం... మార్యం ... వచ్చి పోయావా? ఇప్పుడు నేనేం చెయ్యను... వా గతేమిటి? ...'

వెన్ను వూనలో తేలుకుట్టినట్టయింది వాకు. 'మార్యం ... మార్యం ... అంటూందేం అయ? రాము అనలు పేరు మార్యనారాయణ రాము అని ఎవరికీ తెలియదు. అతని భార్యకుకూడా రాము అనే అలవాటు. మరి అయ మార్యం అంటూందే?' హఠాత్తుగా వా కేదో అర్థమయింది. 'విజమేనా? ... అదే అయి ఉంటుందా ... కాదా వృథా అమమామా?'

వా తం వెయ్యి మొక్కయినంత లాగా ఉంది. వా ర్తం మొత్తం మరిపింది. అది పడి ఉన్న చోటుకు వచ్చాను. ఇంకా నేలమీదే పడుకుని రోదిస్తూంది. ఒక క్షణం వా హృదయం కాలిలో విండిపోయింది. వన్ను చూడగానే అయ కోపంతో భగ్గుమంది. నేను జంకలేదు. ఒకచేత్తో అమెను కూచో పెట్టాను. తొందరపడడం ఎంచిది కాదనుకున్నాను.

'అయా ... నీ ఏడువుకు అర్థం లేదు. మీ అమ్మ చనిపోయినప్పుడు కూడా ఇంతలా ఏడవలేదు. రాము మనకు స్నేహితుడే, బంధువు కాదుగా. నువ్వు ఈ రకంగా ఏడవడం విచిత్రంగా ఉంది.' కోపన్నంతా అణచుకుని శాంతంగా అన్నాను.

'నువ్వు వాకేం చెప్పక్కర్లేదు. ఇక్కడ్నించి తక్షణం వెళ్లిపో. వాకు ఏకాంతం కావాలి...'

అదే మొదటిసారి నేను అయను కొట్టడం. ఒకచేత్తో జుట్టు లాగి, రెండోచేత్తో ముఖం మీద బలంగా కొట్టాను. వా మొద్దు చేతులు అయ పువ్వులాంటి ముఖంపై పడే పడే తగిలాయి. అయ ఆరవలేదు. గోల చెయ్యలేదు. చిన్నగా మూలిగింది.

'చెప్పు... ఇప్పుడు చెప్పు ... రాముకీ, వీకు ఉన్న సంబంధం ఏమిటి? వాడిని "సూర్యం" అనే పేరుతో వీకు ఎలా వచ్చింది?'

అయ మాట్లాడలేదు. అయ ముఖం మీద మళ్లీ దెబ్బమీద దెబ్బ పడింది. అయ ముఖమంతా రక్తమయం. వా చెయ్యి కమిలిపోయింది.

దెబ్బలు తిన్న అయ మూర్ఛపోయింది. అయ ముఖంపై వీళ్లు చల్లాను. కళ్లు తెరవగానే కాఫీ, ఇచ్చాను. ఒక ఆడదాన్ని కొట్టటంత పిచ్చిపని దిగజారుతానని నే వనుకోలేదు. కాని, ఆవేశం వివేకాన్ని మింగేస్తుంది. అయ ఇంకా మాట్లాడే స్థితిలో లేదు.

ఆ రాత్రి మా ఇద్దరికీ భోజనాలు లేవు. అయ నేలమీదే పడుకుంది. వాకు నిద్రే లేదు. కళ్లు మూస్తే అయ, రాము! ఏమిటి వీళ్ల అనుబంధం! అయ లాటిది రామును... ఏమో?

భళ్లున తెల్లవారింది.

కళ్లు తెరిచేసరికి బారెడు పొద్దెక్కింది. క్షణాలవరకు నేను వరండాలో వాలు కుర్చీలో ఎందుకు పడుకున్నానో ఆర్థంకాలేదు. రాత్రి సంగతి గుర్తుకు రాగానే గుండె బరువెక్కింది.

లేచి అయను పడుకున్న గదిలోనికి వెళ్లాను. అయ లేదు. యాంత్రికంగా మాగా కడుక్కొని వంటింట్లోకి దారితీశాను. అయ కాఫీ కప్పుతో విజడి ఉంది. వళ్లు ఒక్కసారిగా భగ్గుమంది. అయ దయ్యంలా ఉంటే, ఆమె చేతిలో కాఫీ విషంలా కనపడింది.

'కాఫీ తీసుకోండి!' అయ అంది. ఏమీ జరగనట్టే ప్రశాంతంగా ఉంది. స్నానం చేసినట్టుంది. శుభ్రంగానే ఉంది. రాత్రి జరిగినదంతా మరిచిపోయిందా? ఎంతలో ఎంత మార్పు! ... గుండెలు తీసిన ఆడది.

'కాఫీ తీసుకోండి ... మీతో కొంచెం మాట్లాడాలి.'

వాకు ఏమీ తోచలేదు. కాఫీ కప్పు తీసుకుని తాగడం పూర్తి చేశాను. నా మగతనం, బలం, ధైర్యం ఏమయ్యాయి? ఒక ఆడదాని ముందు బలహీనమైనానే? ఆమె ముందు ఎందుకిలా కట్టుబడి పోతున్నాను!

మేమిద్దరమూ హాలులోకి వచ్చాము. ముందు అయే దారితీసింది. తను ఒక కుర్చీలో కూర్చుంది. వన్ను ఇంకో దాంట్లో కూర్చోమని సైగ చేసింది.

'నేను మీకు ద్రోహం చేశాను... క్షమించండి ... ఈ పాపానికి వన్ను మీరు చంపినా ఫరవాలేదు... అది వాకు తక్కువ శిక్షే. నేను అవరాధిని. మీరు ఏ శిక్ష విధించినా ఆనందంగా స్వీకరిస్తాను. వన్ను మీ హృదయంలోంచి ఎప్పుడో తొలగించి ఉంటారు. ఇంట్లోంచి కూడా తొలగించాలనుకుంటే సందేహించకండి... మీకు ద్రోహం చేసిన తరవాత, ఘోరమైన పాపం చేసిన తరవాత ఇంకా ఇక్కడే ఉండి క్షణం క్షణం మిమ్మల్ని బాధపెట్టాలని వాకు లేదు.' అయ అంది. ఆఖరి మాట అంటున్నప్పుడు ఆమె కంఠం కొంచెం వణికింది.

ఆమెంటో దారుణమయిన వంచనని వాకు అనుకుతుందని అనుకోలేదు. ఎన్నో చిన్నాము. కాని, వన్ను ఆ పరిస్థితులలో ఊహించుకుని, మేమ ఏం చేసేవాడినో ఎప్పుడూ తలచుకోలేదు. అయ చెప్పేటంతవరకూ వాకు ఆమెను విడిచి వెయ్యాలని కూడా తోచలేదు.

అయను నేను ప్రేమించి పెళ్లాడలేదు. వాకు ప్రేమలో నమ్మకం లేదు. పెద్దలు నిర్ణయించిన వివాహమే. ప్రేమ ఆరంభే ఏమిటో, ఆదరణ ఆంతేనేమిటో

"అబ్బ! ఎంత అదృష్టవంతుణ్ణి! తీపే ఉంచింది, రక్షించావు, దేవుడా!" ఈ వేళ మా ఆవిడ వా కోపం తలుపు

"ఆదోయ్ వ్రత్న! మార్నింగ్ మాటినీకి వెళ్ళి కాలేజి ఎగగొడదామా? షోకి వెళ్ళి కాలేజి ఎగగొడదామా లేక

జయ చూపించింది. ఎడారి లాంటి వాలాటి బ్రతుకులో ముందు కుంభ వృష్టిగా, తరవాత పూల జల్లులా కురిసింది. ఆమెను విడిచిపెట్టాలన్న యోచన వా గుండెల్ని పిండింది. నాకు దుఃఖం ఆగలేదు.

'జయా ... జయా ... నే నేం తక్కువ చేశానని రామును ప్రేమించావు? ... నా తప్పేమిటి, జయా ... వ న్నెందు కిలా చేశావు? ... చెప్పు ... జయా!'

'మీరు నన్ను ప్రాణంకన్నా ఎక్కువగా చూశారు. మీ తప్పు వడ్డగింత కూడా లేదు. మిమ్మల్ని ఎన్నడు నేను గౌరవంగా చూచేదాన్ని. మీరు దేముడు...' జయ ఏమిటేమిటో పాగడుతూంది.

'మరి ఎందుకని నన్ను మోసం చేశావు?' ఏడుపులో కూడా వా గొంతుక కోపంగానే ధ్వనించింది."

రామారావు ఆగాడు. రంగారావు అతని కళ్ళల్లోకి చూశాడు. నీలం బల్బు కాంతిలో కన్నీటి బొట్లు మెరుస్తున్నట్లుగా ఉంది అతని కళ్ళల్లో. రామారావు చెప్పడం ఆపెయ్యగానే ఒక్కసారి విశ్వబ్రం ఆవరించింది. రామారావు ఉద్వేగంతో కూడిన ఊపిరి మాత్రం వినబడుతూంది.

"అప్పుడు ఆమె ఏమని సమాధానం చెప్పారు?" రంగారావు అడిగాడు.

రామారావు కంఠం మళ్ళీ ధ్వనించింది. అది ఒడ్డున విరాశతో విండిన విర్వాగ్యుడి గీతంలా బాధగా, బరువుగా అతని గొంతు ప్రతిధ్వనించింది.

"అదంతా ఒక కథ, మీలాంటి వినేవాళ్లకు! కాని, నాకు నిజం. నరాలు తోడేస్తూండగా, గుండె భగ్గున మండుతూండగా ఆ నిజం విన్నాను."

రామారావు చెప్పడానికి ... వ్రత్యేకంగా ఈ భాగం చెప్పడానికి తన శక్తి నంతా కూడ గట్టుకుంటున్నట్లు అనిపించింది రంగారావుకు.

"కుర్చీలో కూర్చువి నేను వింటున్నాను. ముందున్న టేబులు మీద చేతులు ఆనించి జయ చెపుతూంది:

'రాముని నేను మన పెళ్ళయి నప్పటి నుంచి చూస్తూనే ఉన్నాను. రాము నల్లగా ఉంటాడు. ఆరోగ్యంగా ఉన్నట్టు కూడా కనపడడు. మీ ముందు అతను అన్ని విధాల తీసికట్టే అని ఆ రోజు క్లబ్బులో బాండ్‌మింటన్ ఆట చూడనంత వరకు అనుకునేదాన్ని. ఆ రోజు ఆటలో అతని నేర్పు, వేటకుక్కలా అతను వేసే ఆడుగులు, వేగం, వడుపు—నా అభిప్రాయం మార్చుకునేటట్టు చేశాయి. ఇదివరకటి చులకన భావం పోయింది. ఆ స్థానే అతనంటే నాకు గౌరవం ఏర్పడింది. ఒక ఇంట్లో ఉంటూవ్న మాకు మాట్లాడుకునే అవకాశం ఉండేది కాదు. ఆ గేమ్ తరవాత ఇంక్ విషయం కనిపెట్టాను. అతను అద్భుతంగా మాట్లాడుతాడు. ఎన్ని గంటలయినా అతని మాటలు వింటూ నిద్రపోరాలు మరిచిపోవచ్చు ననిపించేది నాకు.

అదివరకు అతనికి నేనంటే ఏ అభిప్రాయముండేదో కాని, నే నతన్ని గమనించడం మొదలుపెట్టిన తరవాత నుండి, అతను నేనంటే ఉదాసీనత చూపించలేకపోయేవాడు; ఉత్సాహము చూపించలేకపోయేవాడు.

దురదృష్టమో, అదృష్టమో నేను ఇప్పటికీ నిర్ణయించుకోలేక పోతున్నాను, ఆ రోజు వంగతి. క్లబ్బునుండి రాము కారులో వచ్చేస్తున్నాడు. మా చెన్ తొలిచూపు లేదు. రాత్రంతా నన్ను కూచోబెట్టి మీరు చెప్ ఆడిన రోజులు చాలా ఉన్నాయి. మీ ఆనందంకోసమే మేము క్లబ్బుకు మ్యాన్షన్ వా కెంత తెలుసో, మీకూ అంతే తెలుసు. మేము ఇద్దాంటా ఉండడం కిందపెట్టి రాములో మన్నా నంపేశాడు.

డ్రైవరు ముందు కూర్చున్నాడు. ఇక్కడ బిజ్యం రాజమ్ మాది గుంటూరునుండి తెప్పించిన బియ్యం ముందు సీట్లో వేసుకున్నాడు. బహుశా రాము ముందు సీట్లో తన పక్కన కూర్చోవడం ఇష్టపడ డనుకున్నాడేమో. తప్పనిసరిగా, నేను ఆ నాలుగు మైళ్ళూ—ఇంటికి వచ్చేటంత వరకూ రాముపక్కన కూచోవలసి వచ్చింది. ఎందుకో అతని ఉనికి నాలో తీరని ఉద్వేగం కలిగించింది.

నిర్మొహమాటంగా చెపుతున్నందుకు నన్ను క్షమించండి. నేను అనుకున్నది చెయ్యటంలో తృప్తి, అది పరిపాటయితే ఒప్పుకునే శక్తి అదృష్ట వశాత్తు భగవంతుడు నా కిచ్చాడు.

రాముకూడా వాలాగే ఏంచుతున్నట్టు నా కనిపించింది. నా హృదయం ఎందుకో అద్భుతంగా వెలుగులు చిమ్ముతున్నట్టు అనిపించింది, రాము సమక్షంలో. ఏదో జన్మలో విడిపోయిన మనసులేమో మావి. అది ప్రేమే. మా హృదయంలో జ్యోతులు ఒకదానితో ఒకటి కలవాలని విధి నిర్ణయించా డనుకుంటాను. అదంతా ఒక కల. ఏమి జరిగిందో, ఏమి జరుగుతోందో, ఏమి జరుగుబోతోందో తెలియని తాద్మాత్యం అది. పెళ్ళయి అయిదేళ్లయి, గుడ్డి ఆవేశాలు చల్లారి విజాలు తెలుసుకునే వయస్సు మాది. అలా ఎందుకు జరిగింది? చెప్పలేము. సమాధానం దొరకని భౌతికమైన ప్రశ్నలలో అది ఒకటి.

మీకూ, రూపకూ ఏనాడూ అనుమానం రాలేదు. పులి చెప్పుడూ చూడని సాధుజంతువుల్లా మీరు నిశ్చింతగా ఉన్నారు. మీరు నిలుచున్న చోట, మీకు తెలియకుండా ఆధార దొలుస్తున్నారని మీకు తెలియదురా.రోజురోజుకు మాకు దొంగ బ్రతుకు దుర్భరమయి పోయింది. ఎక్కడికయినా వెళ్లిపోదామనుకున్నాను. తిన్నా, తినకపోయినా లోకం గౌరవించినా, అవమానించినా మాకు అది తప్ప గత్యంతరం కనపడలేదు.

మేము పారిపోవడానికి నిశ్చయించుకున్న రోజు ఇంకా వాలుగు రోజులుంది. మేము పైకి మామూలుగా కనపడినా మా ఆరాటం వర్ణనాతీతం.

కాని, ఈ లోపల పిడుగులా వచ్చింది వార్త — రూప గర్భవతి అని. రామునకు ఆవేశే తెలిసింది. ఈ సమయంలో రూపను వదిలేస్తే ఆమె గతేం కావాలి? ఆమెకు ఎటువంటి బాదరబందీలేకుండా ఉన్నప్పుడు వెళ్లడం వేరు. ఇప్పుడెలా?

ముందు రూపను ఇంటి వద్ద దిగవిడిచి ఆ తరవాత ఏమి చెయ్యవలసిందీ నిర్ణయిస్తానని చెప్పి, రాము రూపను మీకుచి వారం క్రితం వెళ్లాడు...'

ఆ తరవాత ... ఆఖరి మాటలు చెప్తున్నప్పుడు జయ కొంచెం చలించింది. కాని, ఈ సారి ఏడవలేదు."

రామారావు చెప్పడం కొంచెంసేపు ఆపి మళ్లీ అన్నాడు:

"నాలుగు రోజులయింది ఇది జరిగి. జయను నేను వెళ్లనివ్వలేదు. జడ్జి ఎక్కడికో పోయి కష్టాలు పడడం, ఆ తరవాత దిక్కులేని చావు చావడం నాకు ఏవిధంగాను ఆనందం కలిగించదు. పోనీ ఆమెను స్వీకరిద్దా మనుకుంటే వస్తే ఏ సమాధాన పరుచుకోలేక పోతున్నాడు ఇటువంటి పరిస్థితులలో నేనేం చెయ్యాలంటారు? ... మీరు వయస్సులో పెద్దవారు. మీ అనుభవంలో ఇటువంటివి జరక్క పోయినా వినిఉంటారు. చెప్పండి. నేనేం చెయ్యాలి?" రామారావు రంగారావును దీనంగా చూస్తూ అడిగాడు.

రంగారావు గొంతు సవరించుకుని చెప్పాడు. రామారావు అతనికేసి చూస్తూన్నాడు.

"నేను చెప్పేది కథ కాదు. నా స్వానుభవమే. నా అనుభవం మీకు చెప్పవలసి రావడం, మీరు మీ సమస్యా పరిష్కారానికి నా దగ్గరికే రావడం అంతా దైవలీల. నా అనుభవం, నా సలహా మీకు మేలుచేస్తే, అదే పదివేలు.

మీరంతా అనుకుంటున్నట్టు నేను హోటక బ్రహ్మచారిని కాను. నాకు పెళ్లయింది. పాతికేళ్ల కొడుకుకూడా ఉన్నాడు. నేను చెప్పేదానికి నా భార్యా పేరు, కొడుకు పేర్లు అవసరం లేదనుకుంటాను."

(తరువాయి 63 వ పేజీలో

అదృశ్యమయిన అగాధాలు

(12 వ పేజీ తరువాయి)

రామారావు వింటున్నాడో లేదో చూసి, రంగారావు మళ్లీ చెప్పడం సాగించాడు.

"నా భార్య నాకు చేసిన ద్రోహం తెలిసినప్పుడు వివేకం మరిచిపోయి వశువులా ప్రవర్తించాను. బలంకొద్దీ కొట్టాను. నేను ఫారిన్‌లో ఇంజనీరింగ్‌లో శిక్షణ పొందుతున్నప్పుడు నాకు ఆమె పరిచయం లభించింది. వరాయి దేశపు పిల్లకాదు. ఇతర మతమూ, కులమూ అంతకంటే కాదు. ఆమె ప్రేమించిన వాడు, లేక ఆమె ప్రేమించానని భ్రమ పడిన వాడు నాకు అంతకుముందు బాగా తెలిసిన వాడు కాదు. పిస్టల్ తీసుకుని వాళ్లిద్దర్నీ కాల్చేయాలనుకున్నాను. కాని, పరిణామాలు? నా చదువు నన్ను పశువుగా కాకుండా చేసింది.

వాళ్లిద్దర్నీ పిలిచాను. ఇష్టమైతే వాళ్లిద్దరూ పెళ్లి చేసుకోవచ్చునని చెప్పాను. అప్పటికింకా విడాకుల చట్టం హిందువులలో రాలేదు. వచ్చినా, పెళ్లుల్ కాలేదు. నాకు పుట్టిన కొడుకుని కూడా వదిలి, వాళ్లిద్దర్నీ వాళ్ల కర్మకు వదిలి నేను దూరంగా వచ్చేశాను. వాళ్లు పెళ్లి చేసుకున్నారో, లేదో తెలియదు. నా విడాకులు కావాలని నేను వచ్చేటప్పుడు వాళ్లు అడగలేదు.

ఆరునెలల తరువాత ఆమెను ఒక సినిమా హాలులో చూశాను. ఆమెలో పెద్ద మార్పేమీ లేదు. ముందు ఆమే నన్ను చూసి నవ్వింది. నేను నవ్వాను. ఆమెను వాడు—అంటే, ఆమె ప్రియుడు మోసంచేసి ఉండాలనుకున్నాను. కాని, వా అంచనా తప్పని తెలిసింది.

'ఎలా ఉన్నారు?' అడిగింది తను.

'ఎలా ఉన్నాను?' తిరిగి నేనే అడిగాను.

'పెద్ద మార్పేమీ లేదు. ఇంకా ఎ_ పిల్లవారంటే నమ్మచ్చు. గం చేస్తున్నారా?'

శపును.'

'ఎక్కడున్నారు?'

చెప్పాను.

'అబ్బాయిని చూద్దురుగాని రండి..'

వా కొడుకు ఎలా ఉంటాడోనని బలాటం నన్ను ఆగనివ్వలేదు.

ఆమె ఇంటికి వెళ్లాను. నేను ఇదివరకున్న ఇల్లే, చాలా సామాన్యం చేసుకున్నారు. ఇంటిముందు రోగిష్ఠిలా ఒక మనిషి పడుకున్నాడు. పాతిక ఏళ్ల ఒక మనిషి అతనికి సేవ చేస్తున్నాడు. ఇంటికి అతిథి వచ్చాడన్నా మాడకుండా, ఇంట్లోకి వరుగెత్తి, ఏదో మందు తీసుకు వచ్చి, ఆమె అతనిచేత తాగించింది.

ఆ తరవాత నాకు భోజనం పెట్టింది. నా కొడుకు నన్ను గుర్తించలేదు. వీధిలో వెళుతున్న బిచ్చగాడిని చూసినట్టు చూశాడు, నా పరిచయం చెప్పినా. ఒక్క నిమిషం నన్ను చూసి ఆ రోగిష్ఠి సేవలో మునిగిపాయ్యాడు.

వికలమైన మనస్సుతో నేను తిరిగి వచ్చేశాను. నా త్యాగానికి ఫలితం ఏమిటి? నేను పొందవలసిన సేవలూ, సుఖాలూ ఎవరు పొందుతున్నారు? నా కొడుకే నన్ను గుర్తుపట్టలేక పోయ్యాడు. అప్పుడు నేను ఆమెని వదిలివెయ్యకుండా ఉంటే? అప్పుడు చూసీ చూడనట్టు ఊరుకుని ఉంటే? నా ఇల్లు, నా కొడుకు నాకు దక్కేవారు కదా? అని అనుకున్నాను." రంగారావు ఆగాడు.

"అంటే, భార్య చెడిపోయినా చూసీ చూడనట్టు ఊరుకుని, అక్రమ సంతానాన్ని, వర్ణసంకరాన్ని ప్రవేశ పెట్టాలనా మీ ఉద్దేశ్యం? ..." రామారావు అడిగాడు.

"నా. నా. నా ఉద్దేశ్యం అదికాదు. అప్పుడ్ప్పుడప్పుడు మనం భారత దేశంలో ప్రవర్తించాలి. ప్రాణానికన్నా శీలానికి విలువ ఇచ్చే స్త్రీ జాతి మనది. మన కుటుంబ జీవితం జరిగినంత ప్రశాంతంగా ప్రపంచంలో ఇంకేచోటా జరగదు. కాని, మనం అనుకున్నట్టూ, విన్నట్టూ ఎల్లకాలం జరగదు. ఈ కాలంలో అసలు జరగడం జరగదు. ఇది వాస్తవ ప్రపంచం. ధైర్యభక్తి నశించి నాగరికత బలహీనమౌతుంది. నాగరికత వెర్రితలలు వేసేటప్పుడు జాతిలో ఇటువంటి ముసలం పుట్టడం సహజం. సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి గాని' రోగాలలా దాచితే, కప్పిపెడితే మనకే నష్టం.

ఇటువంటి సంఘటనలు కేవలం తాత్కాలికం. మానవుడి మనస్సు కనిపించని అగాధం. ఎప్పుడు, ఎలా, ఎందుకు, ఎవరిని ఇష్టపడతామో మనకు తెలియదు. అది స్థిరంకాదు. ఆవేశంలో కలిగిన అజ్ఞానం మాత్రమే. ఇప్పుడు మీకేసే తీసుకోండి. జయగారు ఇప్పుడు ఎక్కడికి పోతారు. కొన్నాళ్లు కలిసిఉంటే ఆమె తప్పు మీరు మరిచిపోతారు. అదే మీరు ఇదేరకమైన తప్పు చేస్తే ఆమె క్షమించేదా? కాదా? మీ మగతనమనే అహంభావం ఆమెను క్షమించడంలో అడ్డు రాకూడదు. ఆమె మాటలను బట్టి చూస్తే ఆమె చపల కాదు. రాముతో ఆమెకు కలిగిన ప్రణయం కేవలం మనస్సుకు సంబంధించినదే. అది ఒక ప్రమాదం. అంతే .." రంగారావు నెమ్మదిగా అన్నాడు.

"జయను ఆమె చెప్పిన కథలో ఒక్కొక్క మాట ఒక్కొక్క శూలంలా బాధపెడుతూ ఉండగా క్షమించడమా? ఏలుకోవడమా? ఇంతకన్నా అవమానము, దుర్భర విషాదము, పతనము ఇంకో చేడయినా ఉందా? మా వంశము నిప్పులాటిది. ఇటువంటి కులటను..."

"కాలం మారింది. మీరు వివేకవంతులు కాబట్టి ఏం చెయ్యాలని ఆలోచిస్తున్నారు. అదే విద్యాహీనడయితే ఆమెను చంపివేసేవాడు. . . లాభం ఏమిటి? చెడిన వంశ గౌరవం ఆమె చావుతో బాగుపడుతుందా?"

"మనస్సు తృప్తిపడుతుంది. ఒక చీడ పురుగును తీసివేస్తే ..."

"మనిషిని చంపిన వాడు హంతకుడు కాదా? ... ఆమెను చంపిన తరవాత వంశం ఎంత నిప్పులాంటి దయితేనేం లాభం? ... నిండు హృదయం కావాలి, రావుగారూ! ఆమెకు మీరంటే ప్రేమ లేకపోలేదు. కాలం ఆమె గాయాన్ని మార్చిన నాడు ఆమె మిమ్మల్ని దైవంలా పూజిస్తుంది. ఇప్పుడు మీకు చేదు మింగినట్టనిపించినా, మీరు, మీ కుటుంబం గౌరవం బాగుండి, మీ వృద్ధాప్యమూ ఆనందంగా గడుస్తుంది. మీ సంతతి కూడా మీ వంశం గొప్పదని, నిష్పులాంటిదని తృప్తి పడతారు...విశాల హృదయంతో ఆమెను క్షమిస్తే, ఆమె రామునే కాదు, ఆ దేవుడినే మరుస్తుంది. మీరే ఆమె పూజార్హులవుతారు..."

రామారావు లేచి నెమ్మదిగా జయటికి వెళ్లాడు. కిటికీలోంచిచల్లగాలి కొంచెం కొంచెంగా వస్తూంది పగిలిన అద్దాలలోంచి. చంద్ర కిరణాలు చీకటిగా ఉన్న మూలలో పడుతున్నాయి. ప్రాజెక్టులో ఎవరో కూలీ పాట పాడుతున్నాడు. దూరంనుంచి ఆ పాట శ్రావ్యంగా వినిపిస్తోంది. చంద్ర కాంతిలో కరిగించిన సీసంలా పాకుతుంది నది.దూరంగా చీకటి వెలుగుల మధ్య కనుమరుగవుతున్న రావును చూసి నిట్టూర్చాడు రంగారావు. ★

గోపూజ

చిత్రం—శ్రీ వేణు (హైదరాబాదు)